శరన్మేఘం

డి. లక్ష్మణాచార్యులు

చిక్కగా రాకాసి జడలా వుంది చీకటి.

జనతా ఎక్స్‌ప్రెస్ చీకటి ప్రకృతిని చీల్చుకుంటూ, గురిపెట్టి వదిలిన తుపాకీ గుండులా, పరుగెత్తుతోంది. దీపాలను కడుపులో దాచుకొని పరుగుదీసే పాములా వుందది. మధ్య మధ్యన రైలు ఇంజన్ గర్జన —పాము బుసలా ...

రైల్లో కూర్చున్న రామనాధం మేష్టారు గారి మెదడ్లో ఆలోచనలు — రైలు కంటె వేగంగా పరుగెడుతున్నాయి. అతని మొగంలో బాధ... అతని చూపుల్లో బాధ... అతని కడుపులో బాధ... అంతేగాదు అతని చుట్టూ వున్న పరిసరాల్లో బాధతో కూడిన వాతావరణం ఫక్కున నవ్వసాగింది.

ఒక్కగానొక్క కొడుకు—చేతి కందిన వాడు—చెయి జారి పోయినప్పుడు, అతనిపై ఆశలు పెంచుకొన్న తండ్రి హృదయంలో చెలరేగే ఆవేదనకు ప్రతిరూపంగా వున్నాడాయన. సప్తసముద్రాలూ అతని కళ్లలో విల్చి వర్షింప బడటానికి సిద్ధంగా వున్నాయి.

మండే సూర్యగోళం అతడి నుదిటిపై ఎర్రగా నవ్వుతోంది. ప్రచండంగా వీచే సుడిగాలి గొంతులో చేరి అతన్ని మూగవానిగా చేస్తోంది.

"ఒరే భాస్కరం...ఎంతపని చేసావురా... అంతకన్నా నా పీక నులిమి చంపితే నే నానందించే వాడినిరా, సంతోషంగా కన్ను మూసే వాణ్ణి. ఈ బాధ తట్టుకోలేనురా, తట్టుకో లేను..."

గొంతు పెగలకున్నా మనస్సు నుండి వచ్చే ఆ మాటల్ని, కళ్లుకార్చే కన్నీళ్ళు పూర్తిగా తడపేసాయి. ఒక్కొక్క కన్నీటి బొట్టు ... ఆవిరి చుక్కలా ... వేడిగా ... ఈ కన్నీటి చారలు రామనాధంగారి మొగంపైని ముడత ల్లోంచి సన్నని కాంతి గీతల్లా మెరుస్తున్నాయి రైల్లో వున్న గుడ్డి దీపానిక్కూడా ఆ మెరుపు హేళనలా వుంది. వార్ధక్యంలో ఆయన శరీరంపైకి వచ్చి చేరిన ఒక్కొక్క ముడత ఒక్కొక్క జీవితానుభవానికి ప్రతీక. ఆ అరవయ్యేళ్ల జీవిత గమనంలో ఎన్నో అనుభవాలు ... చేదు, తీపి కలగలుపుగా ఎన్నో సంఘటనలు...

రైలు ఆకలితో వున్న అంబోతులా అరచింది. మేష్టారుగారి మేధస్సు ఓటమి పొందిన రాజులా విలపించింది. కిటికీ గుండా బయటికి చూస్తే అంతా చీకటి ముసుగేసు కున్న శూన్యం.

భాస్కరం వచ్చి ఆ రోజు తనతో "మేష్టారుగారూ" ... అని తియ్యగా పిలిచి సంవత్సరం దాటిందంటే నమ్మశక్యం కాలేదు రామనాధంగారికి. మధుర స్మృతికి వయస్సు ఆలస్యంగా వస్తుందంటే ఇదేనేమో!

ఆ రోజు అతను వచ్చి "మీ ఆశీర్వాద బలంవల్ల, మీరు నేర్పిన పాఠాల వల్ల నేనయ్యేయస్ రాంక్‌తో ప్యాసయ్యాను మాష్టారూ...కలెక్టరుగా కూడా ఆర్డర్స్ వచ్చాయి...ఇదంతా మీ చేతి భిక్ష..." అని తనతో చెప్పినప్పుడు— ఆర్కిమెడిస్ 'యురేకా' అంటూ ఎగిరినప్పటి సంతోషం, కూలివాడికి లాటరీలో లక్ష రూపాయలు లభించినప్పుడు

కలిగే ఆనందం—ఇవన్నీ తన కళ్ళలో కనిపించిన ఆ సంతృప్తి ముందుకు సాటిరావని పించింది. తను నాటి, ప్రతిరోజూ తన చేతులతో నీళ్ళుపోసి ప్రాణప్రదంగా పెంచుకొన్న పూలమొక్క, పెరిగి మొగ్గ తొడిగి పూలు పూసి నవ్వుతూంటే అంతకంటే ఆనందం ఆ తోట మాలికేముంటుంది ?

"మేష్టారుగారూ ... వరంగల్ లో కలెక్టర్‌గా ఎల్లుండి జాయిన్ కాబోతున్నాను. అక్కడి వాళ్ళు నా కొరకై 'రిసీవింగ్ మీటింగ్' ఏర్పాటు చేస్తున్నారు. అక్కడికి మీరు తప్పకుండా రావాలి... నేను బాధ్యతలు స్వీకరించే ముందు మీ ఆశీర్వాద బలాన్ని ప్రత్యక్షంగా పొందాలి...అది నా ఆశ ..."

అని భాస్కరం ఆ రోజన్నప్పుడు తను ఎంత పొంగి పోయాడో! ఆర్ద్రమైన తన రెండు కళ్ళు అందుకు సాక్ష్యం నోట మాట రావడానికే కష్టమైపోయింది.

"బాబూ ... భాస్కరం ... అంతకంటే ఆనందం, ఈ ముసలి మేష్టారుకు ఏముంటుంది చెప్పు? ప్రత్యక్షంగా ఆ సన్మానం నీకు జరుగుతున్నా, పరోక్షంగా ఆ గౌరవం, అభిమానం, నాకూ దక్కుతాయి. అది ఎవ్వరికీ తెలియక పోయినా నీ హృదయానికి తెలుసు, నా మనస్సుకు తెల్సు. తప్పకుండా వస్తాను బాబూ...నా ఆశీర్వాదం నీ వెంట ఎప్పుడూ వుంటుందిరా..."అని అనురాగంతో తన కాళ్ళను చుట్టేసిన భాస్కరం చేతుల్ని ఆప్యాయతతో ముద్దించుకొన్నప్పుడు—నిండిన ఆనందంతో గుండె బద్దలవుతుందేమోనని పించింది.

ఆ మరుపురాని మధుర ఘడియ మళ్లీ గుర్తుకు రాగానే మేష్టారు గారికి చెంప మీద ఎవరో చెళ్లున చరిచినట్లని పించింది.

కన్నకొడుకు కాకపోయినా భాస్కరాన్ని తను చిన్నతనం నుండీ పెంచిన వాత్సల్యం, తన ఆశలకూ, ఆశయాలకు అనుగుణంగా పెరిగాడనే మమకారం అతని పైన అనుబంధాన్ని పెంచాయి. సంతానం లేదనే వూహ తమ వృద్ధ దంపతుల కలల్లోకి కూడా రాకుండా చేసాయి.

"మేష్టారుగారూ... నిరుడు ఉప్పెనలా వచ్చిన తుఫానుకు నా వాళ్లంతా నీటి పాలయ్యారు. మీ ఇంట్లో పని చేస్తాను... నాలుగు మెతుకులు పెట్టి నాలుగు ముక్కలు నేర్పండి... నాకు చదువుకోవాలని ఆశగా వుంది..." అని పది సంవత్సరాలకు పూర్వం పదిహేనేళ్ల వయసులో అనాథగా తన ఇంటి గడప తొక్కినప్పుడే మేష్టారుగారు, అతనిలో పట్టుదల ప్రాణం పోసుకున్న 'మనిషి'ని చూసాడు. స్వతహాగా చదువుకోవాలనే ఆకాంక్ష వున్న ప్రతివారికీ స్వాగతం పలికే మేష్టారుగారి అమృత హస్తాలు— అభ్యర్థింపుతో చూసే భాస్కరానికి ఆ ఇంట్లో స్థానం కల్పించాయి.

మేష్టారుగారి వాత్సల్యం, ఊపిరిగా పెరిగాడు భాస్కరం. మేష్టారుగారి భార్య—పార్వతమ్మ అనురాగంలో 'అమ్మ'ను దర్శించాడు

అనాథ భాస్కరం అనుకోని విధంగా ఎదిగాడు. పట్టుదల మనిషి ప్రగతికి ప్రాణం పోస్తుంది అని నిరూపించాడు. కలెక్టర్‌గా ఓ జిల్లా అధికారిగా మేష్టారుగారి ఆశలకు రూపం కల్పించాడు.

ఆ భాస్కరమేనా, ఈ రోజు తన గుండె బద్దలయ్యేట్టుగా ప్రవర్తించింది?

రైలు గొంతు చించుకొని అరచుకుంటూ

మార్పుతెచ్చిన మహిళలు!

హాంబర్గ్‌లోని జైలులో మగవార్డర్ల కొరత ఏర్పడంతో ఆడవారిని వార్డర్లుగా నియమించారు. అనుకోకుండా దీనివలన అద్భుతమైన ఫలితాలు ఏర్పడ్డాయి. ఆశ్చర్యంగా ఖైదీల ప్రవర్తనలోనే మార్పు వచ్చింది. అందరూ గడ్డాలు చేసుకుని శుభ్రంగా కనిపించడం మొదలు పెట్టారు. అసభ్యంగా మాట్లాడడం తగ్గింది. జీవితకాలం శిక్ష అనుభవిస్తున్న వారిలోనే ఈ మార్పులు ఏర్పడ్డాయని తెలిస్తే మరీ ఆశ్చర్యపోతారేమో! వారిలో విరక్తి కూడా తగ్గింది. అయితే వార్డర్లుగా పని చేయడం స్త్రీలకు సులభమైన విషయం కాదు. సైకాలజీ, క్రిమినల్‌లా, అడ్మినిస్ట్రేషన్లలో 15 నెలలపాటు శిక్షణ పొందాలి. తుపాకులు ఉపయోగించటం కూడా నేర్చుకోవాలి. ఉద్రేక సమయాల్లో, లేక తప్పించుకుని పోయే ప్రయత్నాలలో ఖైదీలు వీరిపై తిరగబడే అవకాశాలు లేకపోలేదు.

సాగిపోతూనే వుంది. కాల ప్రవాహం వయస్సును మింగేసినట్లుగా చెట్లన్నూ, పుట్టలనూ వెనక్కు విసిరేస్తూ వెళ్లిపోతోంది అర్థరాత్రి కావస్తున్నా ఆ కంపార్టుమెంటులో కన్ను మూత పడనిది రామనాథం గారి ఒక్కరికే. ఈ రోజు జరిగిన సంఘటనను గుర్తు చేసుకొంటూంటే గుండెల్లో వెలితి...

బడి పంతుల ఉద్యోగం నుండి రిటైర్డ్ అయిన రామనాథంగారు ప్రతి నెలా తన పెన్షన్ డబ్బులు కలెక్టరాఫీసులో తీసుకోవడం ఆనవాయితీ... ఆఫీసుకు వెళ్లినప్పుడల్లా భాస్కరాన్ని కలసికొని క్షేమ సమాచారం కనుక్కోవడం అలవాటు. కలసిన మేష్టారిగారితో ఎంత పనైనా ప్రక్కకునెట్టి మనస్ఫూర్తిగా మాట్లాడేవాడు భాస్కరం. మేష్టారుగారు ప్రతినెలా మొదటి తారీఖు ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసేవాడు. తీసుకొనే పెన్షన్ డబ్బుల కొరకై కాదు—భాస్కరాన్ని కలవడం కోసం.

ఎప్పటి మాదిరే గత నెల కూడా భాస్కరాన్ని కలవడానికి పోయినప్పుడు అతని ప్రవర్తనలో కనిపించిన మార్పుకు కలత చెందారు మేష్టారుగారు.

"మేష్టారుగారూ... బావున్నారా" అని ఎప్పుడు కనిపించినా పలుకరించే భాస్కరం తను ప్రేమతో మాట్లాడినా మౌనం వహించి తిరస్కారంగా చూసాడంటే... మేష్టారు గారికి భాస్కరం తన నుండి దూరమవున్నాడేమో ననిపించింది. అప్పటి కెలాగో సర్ది పెట్టుకొని వెళ్ళారు.

"మీరనవసరంగా బాధపడుతున్నారు. మన భాస్కరం అలాంటి వాడు కాదండీ... పనుల వత్తిడి వల్లనో దేని వల్లనో వాడలా ప్రవర్తించి వుంటాడుగాని మిమ్మల్ని దైవంగా భావించే భాస్కరం దూరమవుతాడంటే భక్తుడికీ, భగవంతుడికీ మధ్య అగాధ మేర్పడినట్లే! నా మాట వినండి... మీరు మనస్సు పాడుచేసుకోకండి."

బాధతో కృంగిపోయే భర్తతో పార్వతమ్మ అన్నప్పుడు ఆవిడ మాటలు నిజమేనేమో అనుకున్నారు మేష్టారుగారు.

భర్తను సముదాయించాలనే తాపత్రయంతో అలా అన్నదేగాని పార్వతమ్మలోకూడా అంతర్మథనం ప్రారంభమయింది చిన్నతనం నుండి భాస్కరం ఆలనా పాలనా తను

స్వయంగా చూసుకొనేది. భాస్కరం తనను 'అమ్మా' అని ఆప్యాయంగా పిలిచినప్పుడు పురిటిలోనే గర్భశోకాన్ననుభవించిన తన ప్రేగు కదిలినట్లనిపించేది. పెంచిన ప్రేమ ఎంత బలవత్తరమైందో దేవకికి కాదు—కృష్ణుణ్ణి పెంచిన యశోదకు తెలుసు.

అలాంటి భాస్కరం తమపట్ల చూపే అనాదరణ ఆమెను కృంగదీసింది. అతని నుండి వాళ్లాశించింది మేడలూ మిద్దెలూ గాదు, రత్నాల రాశులు గాదు. అలాంటి కోరికే వాళ్లకు వుండివుంటే భాస్కరం తను కలెక్టరుగా జాయినయినరోజే తమను తనతో రమ్మన్నాడు. తనతోనే వుండమన్నాడు. కాని తాము వెళ్లలేదు— క్రొత్తగా పెళ్లయిన జంట అనుభవించే ఆనందం దూరం నుండే చూసి సంతోషిద్దామని. భాస్కరం నుండి ఆ వృద్ధదంపతులాశించింది కేవలం ఆప్యాయత, అనురాగం.

గతనెలంతా ముళ్లమీదున్నట్లే వుంది

శరన్మేఘం

మేష్టారుగారికి! మన్నుదిన్న మంజెరలా నడిచాయి ముప్ఫై రోజులు. మళ్లీ ఈ రోజు ఆఫీసుకెళ్లారు రామనాధంగారు. పెన్షన్ డబ్బులు తీసుకోవడం కంటే ముందు భాస్కరాన్ని కలిసికొని మాట్లాడాలనే ఆతురత.

కాని ఆయనగారి దర్శనం కలగడమే గగనకుసుమమైంది. తను వచ్చి వేచివున్నానని ఓ చీటీని కూడా ప్యూనుతో పంపించాడు, సమాధానం లేదు. ఉదయం పది గంటల నుండి సాయంకాలం నాలుగ్గంటలవరకు కాలం మంచులా కరిగిపోయింది. ఆఫీసు మూసి వేస్తారనగా బయటి కొచ్చాడు భాస్కరం. వెంట భార్య కూడా వుంది. మేష్టారు గారికి — ఎడారిలో నీళ్లు కన్పించినంత ఆనందం! ఎన్నో రోజులుగా ఆకలితో వున్న కళ్లకు పంచభక్ష్య పరమాన్నాలు కన్పించినప్పుడు కలిగే ఆనందం!!

చాలా రోజులుగా తప్పిపోయిన గారాల కొడుకు కన్పించి నప్పుడు తండ్రి ఎదలో కలిగే ఆనందం!!!

"బాబూ...భాస్కరం..."

ఆ ఆనందాలన్నీ రామనాధంగారి గొంతులో ఏకమయ్యాయి.

మేష్టారుగారి పిలుపుకు భాస్కరం ఖరీదైన నీలి కళ్లద్దాలు ఒక్కసారి ఆయన వేపు తిరిగాయి. ఆ నల్లటి కలర్ వెనక వున్న చూపుల్లో ఎలాంటి భావం వుందో గమనించలేక పోయారు రామనాధంగారు.

"మీటింగ్ టైం దాటిపోయింది ... త్వరగా బయల్దేరండి..."

క్షణంసేపు నిల్చున్న భాస్కరం వేపు విసుగ్గా చూసింది ఆయన సతీమణి. ఆవిడ గోల్డ్ ఫ్రేమ్ కళ్లద్దాలలోని కళ్లు—మేష్టారు గారిని హీనంగా చూసాయి.

భార్య మాటలకు బద్దుడుగా ఆఫీసు

శుభవార్త

తలనొప్పి, కడుపునొప్పి, చర్మ వ్యాధులు, నరాల బలహీనత, శరీర అవయవములు సరియైన సైజులో వుండకపోవుట, ఫిట్సు, స్త్రీల ముట్టుకుట్టు నొప్పి, సుఖ వ్యాధులు, మూత్ర వ్యాధులు, చక్కెర వ్యాధి, మూలశంఖ, పిల్లలు లేకపోవుట, దాంపత్య సుఖ లోపం మొదలైన వ్యాధులను, మా వైద్యశాల ప్రధాన వైద్యులు డాక్టర్ ఎస్. ఎస్. రావు గారు నాడీ పరీక్షతో వైద్యము చేయుదురు.

పరీక్ష ఫీజు రు. 15/- వ్యాధినిబట్టి చికిత్సకు చార్జి చేయుదురు. మందులు వారే ఇస్తారు.

NB. : పేదల వైద్యము నెలకు రు 15/-. రెండు మాసములందు ఒకేసారి తీసుకొనవచ్చును.

క్యాంపుల వివరం : ఆగష్టు, అక్టోబరు, డిశంబరు, ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్

హైదరాబాద్	2, 3 తేదీలు : జయా లాడ్జి (కోటి కూరగాయల మార్కెట్ ఎదురుగా).
మహబూబ్‌నగర్	4 వ తేది : గణేష్ భవన్.
కర్నూలు	5 వ తేది : ఉడిపి హోటల్ (పెద్ద మార్కెట్‌వద్ద).
గుంతకల్	6 వ తేది : శ్రీ లాడ్జి.
కడప	7 వ తేది : ద్వారకా లాడ్జి.
తిరుపతి	8 వ తేది : భీమాస్ అనెక్స్ లాడ్జి.
చిత్తూరు	9 వ తేది : ఎస్. ఎస్. ఆర్. లాడ్జి.
మద్రాసు	10, 11 తేదీలు : ఎవరెస్టు లాడ్జి. పూనమల్లి హైరోడ్, పెరియమెట్, మద్రాసు—3.
నెల్లూరు	12 వ తేది : రాఘవ విహార్.
ఒంగోలు	13 వ తేది : అభిలాష్ హోటల్.
గుంటూరు	14 వ తేది : శ్రీకృష్ణ భవన్. (స్టేషన్ రోడ్)
ఏలూరు	15 వ తేది : వసంత మహల్ లాడ్జి.
రాజమండ్రి	16, 17 తేదీలు : శాంతి నివాస్.
కాకినాడ	18 వ తేది : ద్వారకా లాడ్జి.
అనకాపల్లి	19 వ తేది : శ్రీనివాస లాడ్జి.
వైజాగ్	20, 21 తేదీలు : బృందావన్ లాడ్జి (డాబా గార్డెన్స్).
శ్రీకాకుళం	22 వ తేది : బృందావన్ లాడ్జి.
విజయనగరం	23 వ తేది : అప్సర లాడ్జి.
విజయవాడ	24 వ తేది : మాడరన్ కేఫ్, గాంధినగర్.
ఖమ్మం	25 వ తేది : మయూర్ కేఫ్ (శేష్‌మహల్ లాడ్జి)
వరంగల్	26 వ తేది : హోటల్ నటరాజ్.
	27 వ తేదీ నుండి హెడ్డాఫీస్.

సంప్రదించు కాలము : ఉ. 7 గంటలనుండి సా. 4 గంటల వరకు * నిరుద్యోగులకు, ఉద్యోగులకు శుభవార్త :

పై సెంటర్సులో స్త్రీలు, పురుషులు ఏజంట్సుగా పనిచేసి, నెలకు రూ. 500 లు నుండి రూ. 1000 ల వరకు సంపాదించండి.

డాక్టరును సంప్రదించండి : **ఎస్.ఎస్. రావూస్ క్లినిక్,** ప్లాట్ నెం. 471, జూబిలి హిల్సు హైదరాబాద్-500034.

మెట్లపై బూట్లు టక టక లాడింపు కుంటూ ఆవిడ వెంట నడిచాడు భాస్కరం.

మేష్టారు గారి కళ్ళు వర్షా కా ల పు మేఘాలయ్యాయి. కాని వాటిలో వురుము లేదు .. మెరుపులేదు ... నిండుగా నీళ్లతో ప్రశాంతంగా వున్నాయి. గతించిన తన అరవయ్యేళ్ళ అనుభవంలో అలాంటి నిరాశను ఎన్నడూ ఎదుర్కొనలేదు మేష్టారుగారు. ఆయన కింకా ఎక్కడో ఆశ మెరుస్తూనే వుంది. అతనికి తెలియకుండానే కాళ్ళు భాస్కరం ఎక్కుతూన్న తెల్లటి ఫియట్ కారు వద్దకు నడిచాయి.

"భాస్కరం. నేను...మాష్టారుని...ఒక్క నిముషం ఆగుబాబూ..."

ఆ గొంతులోని అభ్యర్థన — రా ళ్ళు, మంచులా మార్పు చెందుతాయా? అన్నట్లుంది.

"ఎవరయ్యా నువ్వు ?... లెగు... లెగు ...వారెవరనుకుంటున్నావు ... ఈ జిల్లా కలెక్టరు...తెలుసా..."

విసురుగా అన్న కలెక్టరు ప్యూను మాటలకు- కలెక్టరు మొగం కోపంతో కంద గడ్డ అవుతుందేమో ననుకున్నాడు. ప్యూను చెంప చెళ్లు మంటుందేమో ననుకున్నాడు. కాని . ఇదివరలో అనుకున్న వాటన్నింటితో ఇది కూడా ఏకమైపోయింది.

కలెక్టరుగారు కారెక్కారు.

మేష్టారు గారి కళ్లు తప తప మని వర్షించాయి.

కారు కదిలింది...వెళ్లిపోయింది...

మేష్టారుగారు నిస్తబ్ధుడిలా నిల్చుండి పోయారు ...

చెట్టంత కొడుకు చెంప మీద కొట్టినా అంత బాధ పడకపోవును కాని— తను పెంచి పెద్దజేసిన చెట్టు, పూలు పూస్తున్నా ఆ పూలల్లో సుగంధాన్ని ఎవ్వరో కొల్లకొడుతూ వుంటే కృశించి పోయింది మేష్టారుగారి హృదయం !

అక్కడి నుండి స్టేషన్‌కు ఎలా వచ్చారో, రైలు ఎప్పుడు ఎక్కారో రామనాథంగారికి గుర్తులేదు ప్రతినిముషం భాస్కరం తనను చేసిన ఎగతాళికంటే పది సంవత్సరాల పాటు తనపై కనబరచిన ప్రేమ,భక్తి, అనురాగాలు గుర్తుకువచ్చి గాయంపై ముల్లు గ్రుచ్చు కున్నంత బాధ...

శూన్యంలోకి చూసే ఆ నిస్సారమైన చూపుల్లో భావం, భాస్కరం పైని కోపాన్ని సూచించడంలేదు అతనిపై జాలి కరుణను వెల్లగక్కుతున్నాయి.

రైలు ఆగింది.

ఇంట్లో గడపలోకి అడుగు పెట్టగానే, భర్తకోసం వెయ్యి కళ్లతో ఎదురు చూసే పార్వతమ్మకు ప్రాణాలు వచ్చాయి.

"భా స్క ర ం కలిసాడండీ ... బాగా మాట్లాడాడా ... నన్ను గుర్తు చేసాడా ... ఎందుకు మాట్లాడడూ ... త ప్ప కు ం డా మాట్లాడుతాడు...వాడు నా కొడుకండీ ... ఈ చేతులతో పెంచాను..."

పార్వతమ్మలోని ఆ ఆనందం, ఆ ఆవేశం ఆవిడతో కల్సి జీవించిన నాలుగు దశాబ్దాల్లో ఎన్నడూ చూడలేదు మేష్టారు గారు ఆవిడ గొంతులోని ఆతురతకు మేష్టారు గారి పెదవులపై సన్నటి మందహాసం... ఆ చిరు నవ్వులోని భావం ఆవిడ కర్థమైంది.

"ఏవండీ ... వాడు క ల వ లే దా ... చెప్పండీ..."

"వాడిక మనకు లేడే ... పార్వతీ ... నా అరవయ్యేళ్ల జీవితానుభవం ముందు వాడి అధికారం పె త్త న ం చలాయించిందే ... అనురాగం ముందు 'హోదా' విజయం సాధించిందే ... క లె క్ట ర్ గ దూ ... ప్రే మ, ఆ ప్యా య త ల్ని కారు చక్రాల క్రింద నలిపేసాడు."

రామనాథంగారి మాటలకు పార్వతమ్మ గుండె చెరువయ్యింది.

"ఏవండీ... వాడలా మారడానిక్కారణం ...అదండీ... వాడి భార్య, బంగారం లాంటి భాస్కరాన్ని పూర్తిగా మార్చేసింది. పేద వృద్ధ జీవితాలకు దూరంగా తరిమేసింది. కాని ఈ పేద తనంలోని ప్రే మ తో పెరిగాడనీ, ఆ ప్రేమ తోడే వాడు పెద్ద వాడయ్యాడని దానికి తె లి య ద ం డీ ... తెలియదు...పెళ్లిలోనే గమనించాను మన మంటే ఈసడింపు, అసూయ.. పోనీలెండి... మన భాస్కరం చచ్చిపోయాడనుకుందాం."

వృద్ధ దంపతుల ఇద్దరి రోదననూ గమనిస్తున్న గుడిసెలోని గ్రుడ్డి దీపం హేళనగా నవ్వింది.

*   *   *

ఆ పలె టూ ళ్లో ఆ రోజు ప్రజలంతా హడావుడిగ వున్నారు హరిజనుల కొరకై కట్టబడిన క్రొత్త ఇళ్లకు పదుచు కన్యలకు మల్లే ముస్తాబు చేస్తున్నారు కలెక్టరుగారిచే ప్రారంభించబడటానికి అన్ని హంగులూ పూర్తయ్యాయి. ఇళ్లకు ప్రారంభం చెయ్య బోయే కలెక్టరు, ఆ పూళ్లోనే పెరిగి చదువుకొన్న భాస్కరం కావడం ఆనాటి ఆ కార్యక్రమానికి మరో ప్రత్యేకత.

కలెక్టరు భాస్కరం తనవూరు వస్తున్నాడని విన్న రామనాథం మేష్టారుగారి



ఆనందానికి అవధి లేదు కలెక్టరాఫీసులో ఆ రోజు ఆ సంఘటన జరిగిన్నాటి నుండీ ఆయన పూర్తిగా క్షీణించిపోయారు. ఎప్పుడూ భాస్కరం గురించే తలంపు. అతడు తనుండి దూరమైపొయ్యాడనే బాధే. రాత్రి నిద్రలో అతని గురించే పలవరింతలు.

మేష్టారుగారి శరీరారోగ్యం దెబ్బతిన్న పార్వతమ్మ చివరి ప్రయత్నంగా భాస్కరానికి ఒక వుత్తరం రాయించింది. కాని జవాబు లేదు. దాంతో మరింత వ్యాకులత చెందారు.

తన వూరు వచ్చిన భాస్కరం తన ఇంటికి వచ్చి తనను తప్పక పలకరిస్తాడనీ, మునుపటి ప్రేమను ప్రకటిస్తాడని నమ్మకం మేష్టారుగారికి. ఇంత జరిగినా ఇంకా అతనొస్తాడని, పరామర్శిస్తాడని ఆశిస్తున్నాడంటే, పార్వతమ్మ భర్త ఓపికకు ఆశ్చర్యపడింది.

ఊరి ప్రజలంతా స్వాగతం పలికారు భాస్కరానికి, అతని భార్యకూ. ఆ సమావేశానికి వెళ్లాలని మేష్టారుగారికి ఎంత ఉత్సాంతో! కాని... వంట్లో సత్తువలేదు. భర్తనలా వదిలేసి పార్వతమ్మ గూడా వెళ్లలేకపోయింది.

శరన్మేఘం

కలెక్టరుగారు ఆ రాత్రి అక్కడ వుండవల్సిన కారణంగా ఆ వూరి సర్పంచిగారింట్లో బస ఏర్పాటయింది. పెట్టుకున్న ఆశలన్నింటినీ గంగపాలు చేసి భాస్కరం, భార్యతోసహా సర్పంచిగారు ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు— సీలింగ్ ఫాన్ అందజేసే చల్లగాలిలో.

అర్ధరాత్రి అయినా నిద్రరావడం లేదు రామనాధంగారికి. పార్వతమ్మ భర్త మంచం దగ్గర కూర్చొని కునికిపాట్లు పడుతోంది. తలుపుచప్పుడైనా మేష్టారుగారికి—భాస్కరం వచ్చాడనే ఆశ. గాలికి గుడిసె ద్వారానికున్న ఎండుటాకులు గలగలమన్నా అది భాస్కరం అడుగుల చప్పుడు మాదిరే అనిపిస్తోంది.

ఇంతలో...ప్రజల్లో కోలాహలం. పెద్దగా అరుపులు వినవచ్చాయి. అవి క్రమంగా అధికం కాజొచ్చాయి. పార్వతమ్మ వీధి గడప దగ్గరికొచ్చింది.

"మనవూరిబడికి నిప్పంటుకుందమ్మా... దాని ప్రక్కనే వున్న సర్పంచి గారిల్లు గూడా తగులబడుతోందట. మన కలెక్టర్ భాస్కరం గోరూ... ఆయనగారి భార్య అందులోనే వున్నారంట. అందరూ అటే పోతున్నారు" అని పార్వతమ్మతో చెప్పి పరుగెత్తుక పోతున్నాడో పాలేరు.

అది విన్న రామనాధంగారి గుండెల్లో రాయి పడింది. "భాస్కరం..."— నీరసంగా వున్నాగాని ఆ అరుపు గుడిసె గోడలకు గుద్దుకొని ప్రతిధ్వని ఇచ్చింది. బయటున్న పార్వతమ్మ ఒక అడుగున లోనికొచ్చింది.

"బాబూ... భాస్కరం..." అంటూ లేచి, చేతికర్ర నందుకొని వీధిలోకి అడుగు వేసారు మేష్టారుగారు. దిక్కుతోచని స్థితిలో ఆయన వెనకే పరుగుతీసింది పార్వతమ్మ.

శరీరంలోని శక్తంతా పాదాల్లోకి వచ్చి చేరింది మేష్టారుగారికి. మంటలు నాగుపాము కోరల్లా బుసలు కొడుతున్నాయి "అయ్యో. అయ్యో... ఎలా... భాస్కరం ,ఆయన భార్య మంటల్లో... మంటల్లో... ఎలా... అయ్యో..."

అందరి గొంతుకలూ కలిసి ఒకదానినొకటి తాకుతున్నాయి.

మేష్టారుగారికి ఏమీ తోచడంలేదు.

"భాస్కరం..." అంటూ మంటల్లోకి అడుగులు వేసారు మేష్టారు. భాస్కరాన్ని కాపాడుదామనే పయత్నంలో తనకు లేనిశక్తి గుర్తుకు రాలేదాయనకు.

"భాస్కరం...భాస్కరం...భాస్కరం..." ఆ వృద్ధ గొంతుక మంటల హోరులో కల్సిపోయింది. కాని తను మంటల్లోకి అడుగు పెట్టడం, భాస్కరం, భార్యతో సహా ఎవ్వరి సహాయముతోనో బయటకు క్షేమంగా తీసుకురాబడటం ఒకేసారి జరిగిందన్న విషయం పాపం ఆ ముసలి గుండె ఎరుగదు.

"భాస్కరం బాబూ ... రామనాధం మేష్టారుగారు మిమ్మల్ని కాపాట్టం కోసం మంటల్లో దూకారు బాబూ..."

విన్న భాస్కరానికి తల కొట్టేసినంత పనైంది.

బయటికి తీసుకొచ్చారు మేష్టారు గారిని ... శరీరం పూర్తిగా కాలిపోయింది. భాస్కరం క్షేమంగా వున్నాడని తెలుసుకొన్న ఆ కాలిపోయిన కళ్లు కూడా కాంతిగ మెరిశాయి.

"భాస్కరం..." భాస్కరం తల నిమిరారు మేష్టారుగారు.



"వేష్టారూ..." భాస్కరానికి కన్నీళ్ళాగ లేదు.

"నన్ను క్షమించండి వేష్టారూ ..." ఆ కన్నీళ్లు కాలిన మేష్టారు శరీరానికి చల్లగా తగిలాయి.

"బాబూ...భాస్కరం...లే.. లే. ఎందు కేడుస్తావురా. నా కిప్పుడెంత ఆనందంగా వుందో తెలుసా నా భాస్కరం నన్ను మళ్లీ "మేష్టారూ..." అని ఆప్యాయంగా పిలిచాడు. నా పైన ప్రేమతో కన్నీటి చుక్కలు రాల్చాడు. అవి చాలు బాబూ ... నేను కోరుకున్న దదేరా ... ఈ ముసలి మేష్టారుకు కావల్సినవి అవేరా ... ఏ మేష్టారైనా విద్యార్థి నుండి కోరుకొనేవి డబ్బూ, దర్పం కావు బాబూ – అనురాగం, ఆప్యాయత. నిండు మనసుతో మేష్టారు కొరకై రాల్చే రెండు కన్నీటి బొట్లు. అంతే–అదే ఆ విద్యార్థి గురువు కందించే గురుదక్షిణ...నా గురుదక్షిణ నాకందించావు. పార్వతీ . చూడు ... మన భాస్కరం మళ్లీ మన వాడయ్యాడు. ఆనందంగా లేదూ..."

మేష్టారు గారి గొంతుక తడబడుతోంది. ఎంతో ప్రయత్నంతో తప్ప ఆ మాటలు రావడంలేదు. భాస్కరాన్ని దగ్గరికి తీసుకుని –ప్రేమగా ముద్దించు కున్నాడు.

"భాస్కరం ...నువ్వు... కలకాలం ... సంతోషంగా వుండాలి ... సంతో...షం...గా వుం...డా...లి."

ఏడుస్తూ నిల్చున్న పార్వతమ్మని భాస్కరం చేతుల్లో పెట్టి చివరి శ్వాస తీసారు రామనాధం మేష్టారు గారు.

తనను క్షమించమన్నట్లుగా చూస్తున్న భాస్కరం భార్యను, అక్కున చేర్చుకొని భోరున ఏడ్చింది పార్వతమ్మ.

ఆ అర్ధరాత్రి ఆకాశంలోంచి ఓ తార నేల రాలింది. తన లోని నీటి నంతా వర్షం రూపంలో భూమి కందజేసిన శరన్మేఘం ఆకాశంలో తృప్తిగా నిట్టూర్చింది.

అంకితం

తన జీవిత కాలంలో ఆర్జించుకొన్న విజ్ఞానాన్నంతా విద్యార్థులకు నిస్వార్థతతో పంచి ఇచ్చి జీవితపు చివరి అంచుల్లో కాలం గడిపే ఉపాధ్యాయులంతా శరన్మేఘాలు. వారందరికీ నా యీ కథ అంకితం – రచయిత.

జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి

జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్లు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.

కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 Tl.